విలేకరులు కావలెను
జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక
ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న
జనం రిపోర్టర్
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.
అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు
సంప్రదించండి: 9398 15 6948

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 02 సంచిక : 03, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -02 - మే - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## 'వేవ్స్' 2025ను ప్రారంభించిన ప్రధాని మోదీ

●అంతర్జాతీయ స్థాయిలో భారత్‌ను గ్లోబల్ ఎంటర్‌టైన్‌మెంట్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో కేంద్రం 'వేవ్స్' కార్యక్రమానికి శ్రీకారం




● కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ, మహారాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహిస్తున్న ఈ సమ్మిట్ నాలుగు రోజుల పాటు సాగనుంది

## ఇది మోదీ సర్కార్.. ఏ ఒక్క ఉగ్రవాదిని వదలం

పహల్గాం ఘటనపై అమిత్ షా ... ఉగ్రవాదంపై కేంద్ర హెూంమంత్రి



అమిత్ షా కఠిన హెచ్చరిక
పిరికిపంద దాడులతో గెలిచామని భ్రమ పడవద్దని వ్యాఖ్య
ఇది నరేంద్ర మోదీ ప్రభుత్వమని, ఎవరినీ ఉపేక్షించబోమని స్పష్టీకరణ
దేశం నుంచి ఉగ్రవాదాన్ని పూర్తిగా నిర్మూలిస్తామని దృఢ సంకల్పం

## తెలంగాణలో కులగణన తూతూమంత్రమే: కిషన్‌రెడ్డి



2లో

బీసీలకు న్యాయం చేయడానికి భాజపా ప్రభుత్వం కృషి చేస్తోంది
స్వతంత్ర భారతదేశంలో ఇప్పటి వరకు కులగణన జరగలేదు
దేశాన్ని దశాబ్దాల పాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆ ఊసే ఎత్తలేదు

### మనం రాక్షస రాజ్యంలో ఉన్నాం

# ఇదీ ఓ గెలుపేనా..?



తాడేపల్లి:"మీ అందరి తెగువకు, విలువలు పట్ల, విశ్వసనీయత పట్ల మీరు చూపించిన నిబద్ధతకు మీ అందరికీ హేట్సాఫ్. మన రాజకీయాలకు చంద్రబాబు రాజకీయాలకు మధ్య ఈ 12 నెలల పాలనలో చాలా తేడా కనిపిస్తోంది. 12 నెలల చంద్రబాబు పాలనలో రాజకీయాలకు, మన రాజకీయాలకు తేడా చాలా ఉంది. ప్రజలు మనకు అధికారం ఇస్తేనే తీసుకున్నాం. దొడ్డిదారిన వెన్నుపోటు పొడిచి రాజకీయం చేయలేదు. చంద్రబాబు రాజకీయ ప్రస్థానం.. వెన్నుపోటుతో మొదలుపెడితే ఆ తర్వాత అధికారం కోసం ప్రజలను జీవితమంతా వెన్నుపోటు పొడుస్తూనే రాజకీయమంతా కొనసాగిస్తూ వచ్చారు" అని వైఎస్ జగన్ వ్యాఖ్యానించారు. "సత్యసాయి జిల్లా గాండ్ల పెంటలో ఏడు ఎంపీటీసీ స్థానాలు ఉంటే.. ప్రజలు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఏడింట ఆరు మందిని గెలిపించారు. టీడీపీకి ఒక్కటే ఉంది. అలాంటప్పుడు ఎంపీపీ పదవి వైఎస్సార్‌సీపీకే రావాలి. కానీ అక్కడ ఏం జరుగుతుందో మనమంతా చూశాం. బెదిరింపులకు పాల్పడ్డారు. పోలీసులను వాచ్ మెన్ లకన్నా హీనంగా వాడుకుంటున్నారు. చివరికి మనం గట్టిగా నిలబడి ఎన్నికలను మిగతా..2లో

# అమరావతి రైతులను కోటీశ్వరులను చేస్తున్నాం

ఆత్మకూరు నుంచి 11 ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభించిన సీఎం

కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వ్యాఖ్య
అమరావతిలో భూముల విలువ పెరిగిందన్న చంద్రబాబు



అమరావతి: మేడే సందర్భంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా ఆత్మకూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన 11 ఎంఎస్‌ఎంఈ పార్కులను ప్రారంభించి, రాష్ట్రంలోని కార్మికులు, అభివృద్ధి ప్రణాళికలపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో అత్యధికంగా అసంఘటిత కార్మికులే ఉన్నారని, గత ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో వారు అనేక కష్టనష్టాలకు గురయ్యారని అన్నారు. ఇసుక ద్వారా ప్రభుత్వానికి వేల కోట్ల రూపాయల ఆదాయం సమకూరే అవకాశం ఉన్నప్పటికీ, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఆ ఆదాయాన్ని వదులుకుని ఉచితంగా ఇసుకను మిగతా..2లో




అమరావతిలో ప్రధాని మోదీ సభకు

## పొంచి ఉన్న వానగండం

నేడు ఏపీకి ప్రధాని మోదీ... అమరావతి పనుల పునఃప్రారంభం
బంగాళాఖాతంలో ఆవర్తనం... కోస్తాకు వర్ష సూచన
అప్రమత్తమైన అధికారులు... నోడల్ ఆఫీసర్ నేతృత్వంలో సమీక్ష

### లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరం

## మూడేళ్లకే కూలిపోయింది

ఆ డబ్బులన్నీ ఎక్కడకు పోయాయో తెలియడం లేదు!:

మాజీ సీఎం కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పు చేసి వెళ్లారు

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రాన్ని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.8.15 లక్షల కోట్ల అప్పుల ఊబిలోకి నెట్టారని, ఆ డబ్బంతా ఎక్కడకి పోయిందో కూడా తెలియడం లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన మే డే వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లించడానికే తమ ప్రభుత్వం కొత్తగా రూ.1.58 లక్షల కోట్లు రుణం తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ముఖ్యమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఆర్థిక క్రమశిక్షణ మిగతా..2లో






## మోదీ గారూ... ఈసారైనా అమరావతి కట్టేనా? లేక మళ్ళీ మట్టేనా?:

●అమరావతిపై ప్రధాని మోదీకి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల ప్రశ్నలు
●గత హామీల గుర్తుగా అమరావతి మట్టిని ప్రధానికి పంపుతున్నట్లు వెల్లడి
●రాజధాని నిర్మాణానికి రూ.1.5 లక్షల కోట్లు బేషరతుగా ఇవ్వాలని డిమాండ్
●ఢిల్లీని మించిన రాజధాని కడతామని లిఖిత హామీ కోరిన షర్మిల
●విభజన హామీల అమలుపై స్పష్టత ఇవ్వాలని విజ్ఞప్తి




## మెరుగైన ఎన్నికల ప్రక్రియ కోసం 3 కీలక చర్యలు...

2లో

ఎన్నికల సంఘం ప్రకటన

●మరణించిన ఓటర్ల వివరాలు సేకరించి, జాబితా నుంచి తొలగింపు వేగవంతం
●ఓటర్లకు సులభంగా అర్థమయ్యేలా ఓటర్ సమాచార స్లిప్ పునఃరూపకల్పన
●బూత్ లెవెల్ అధికారులకు ప్రామాణిక ఫోటో గుర్తింపు కార్డుల జారీ



2లో

శ్రామికులందరికీ రూ. 3 లక్షల నుంచి రూ. 30 లక్షల వరకు ఉచిత ప్రమాద బీమా సౌకర్యం: పవన్ కల్యాణ్

మేడే సందర్భంగా శ్రామికులతో పవన్ ముఖాముఖి

### దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సందర్భంగా

# కుల గణనను కూడా చేర్చాలి

తెలంగాణలో నిర్వహించిన కుల గణన దేశానికి రోల్ మోడల్‌గా ఉంది

●నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ అనుభవాలను కేంద్ర ప్రభుత్వానికి అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది
● ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రివర్గానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు
●దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపట్టబోయే ముందు రాజకీయ పార్టీలతో చర్చించడానికి మంత్రులతో ఒక కమిటీని నియమించాలి



హైదరాబాద్: దేశవ్యాప్తంగా జనాభా లెక్కల సందర్భంగా కుల గణనను కూడా చేర్చాలని నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ అనుభవాలను కేంద్ర ప్రభుత్వానికి అందించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. జనాభా లెక్కల్లో కుల గణన అంశం చేర్చాలని తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ, ఇందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర మంత్రివర్గానికి ముఖ్యమంత్రి అభినందనలు తెలియజేశారు. జనాభా లెక్కల్లో కుల గణన చేర్చాలని కేంద్రం నిర్ణయించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి మీడియా సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో నిర్వహించిన కుల గణన దేశానికి రోల్ మోడల్‌గా ఉందని, ఈ విషయంలో తమ అనుభవాలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వానికి ఎలాంటి బేషజాలు లేవని స్పష్టం చేశారు. ఓబీసీల్లో రాష్ట్రాల వారిగా వేర్వేరు కేటగిరీలుగా ఉన్నందున, కుల గణన విషయంలో రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని చెప్పారు. దేశవ్యాప్తంగా ఈ ప్రక్రియ చేపట్టబోయే ముందు రాజకీయ పార్టీలతో చర్చించడానికి మంత్రులతో ఒక కమిటీని నియమించాలని, అలాగే ఉన్నతస్థాయిలో అధికారులతో కూడిన నిపుణుల కమిటీని ఏర్పాటు చేసి క్షుణ్ణంగా అధ్యయనం జరగాల్సి ఉంటుందని తెలిపారు. తమ అనుభవాలను పంచుకోవడానికి కేంద్రం మమ్మల్ని పిలిచినా, లేదా కేంద్ర ప్రతినిధులు వచ్చినా, మిగతా..2లో



### జీఎస్టీ వసూళ్లలో

# సరికొత్త రికార్డు..

●ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్ల వసూళ్లు




●గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 12.6 శాతం వృద్ధి నమోదు
●దేశీయ లావాదేవీల ద్వారా రూ. 1.9 లక్షల కోట్లు వసూలు
●దిగుమతుల ద్వారా రూ. 46,913 కోట్ల ఆదాయం
●జీఎస్టీ అమల్లోకి వచ్చాక ఇదే అత్యధిక నెలవారీ వసూలు

ఢిల్లీ: దేశంలో జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును నెలకొల్పాయి. 2025 ఏప్రిల్ నెలకు గాను రికార్డు స్థాయిలో రూ. 2.37 లక్షల కోట్లు వసూళ్లు నమోదైనట్లు కేంద్ర ప్రభుత్వం గురువారం ప్రకటించింది. జీఎస్టీ అమల్లోకి వచ్చిన తర్వాత ఒక నెలలో ఇంత భారీ మొత్తం వసూలు కావడం ఇదే తొలిసారి. 2024 ఏప్రిల్ నెలలో నమోదైన రూ. 2.10 లక్షల కోట్ల వసూళ్లే ఇప్పటివరకు అత్యధికం కాగా, తాజా గణాంకాలు ఆ రికార్డును అధిగమించాయి. గత ఏడాది ఏప్రిల్‌తో పోలిస్తే ప్రస్తుత వసూళ్లలో 12.6 శాతం వృద్ధి నమోదైనట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. అంతకుముందు నెల, అంటే 2025 మార్చిలో మిగతా..2లో

## ఆర్టీసీని కాపాడుకునే బాధ్యత మీదే

సమ్మె విరమించుకోవాలని ఆర్టీసీ కార్మికులకు రేవంత్ విన్నపం

ఆర్టీసీ క్రమంగా లాభాల బాట పడుతోందన్న సీఎం

సమ్మె వల్ల రాష్ట్రానికి నష్టం వాటిల్లుతుందని వ్యాఖ్య



జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

శుక్రవారం -02 -మే-2025

# కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపిన 56 వ డివిజన్ కార్పొరేటర్

## ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్.





గుంటూరు ( జనం రిపోర్టర్ ) : మేడే (కార్మిక దినోత్సవం) సందర్భంగా గుంటూరు పట్టణం 56వ డివిజన్ నెహ్రూ నగర్ నందు మేడే సందర్భంగా కార్పొరేటర్ దంపతులు కార్మిక జండా ఆవిష్కరించి పారిశుధ్య కార్మికులకు స్వీట్లు పంచి కార్మికులను కండువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కార్పొరేటర్ ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్, జనసేన పార్టీ నాయకులు ఆయిశెట్టి శ్రీనివాస్ (మార్కెట్ శ్రీను), గుంటూరు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చుందూరు రామకృష్ణ, జనసేన పార్టీ నాయకులు యర్రగోపు వాసు మరియు కార్మికులు, కార్మిక నాయకులు పాల్గొన్నారు....

# పెన్షన్ ల పంపిణీ.



గుంటూరు ( జనం రిపోర్టర్ ) : ఒకటవ తేదీన ఉదయాన్నే పెన్షన్లు అందుకున్న అవ్వ తాతల మొఖంలో ఆనందం వెలకట్టలేనిది. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కానుక ద్వారా గుంటూరు లోని 56వ డివిజన్ నెహ్రూ నగర్ 163,164 సచివాలయం పరిధిలో గల గుంటూరు తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు మొహమ్మద్



నసీర్ గారి ఆదేశాలతో కొత్త పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగు మహిళ సెక్రటరీ గుడిపల్లి వాణి, గుడిపల్లి నవీన్ కృష్ణ కన్న అడ్వకేట్,యద్దల రమేష్, అరవపల్లి శ్రీను,గొడుగు శంకర్,సచివాలయ సిబ్బంది కిరణ్మయి,కామేష్, తదితరులు పాల్గొని పెన్షన్ లను పంపిణి చేశారు.

## చికాగో కార్మికుల పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి: సిపిఐ




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : 139 సంవత్సరాల క్రితం చికాగో నగరంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు చూపిన పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఏ, భాస్కర్, జిల్లా నాయకులు ఏ, రవీందర్ పిలుపునిచ్చారు. గురువారం సిపిఐ ఆధ్వర్యంలో పట్టణంలోని సిపిఐ జెండా కట్ట వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. . ఈ సందర్భంగా పార్టీ మాట్లాడుతూ మే డే కేవలం సెలవు దినం కాదు కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను సామాజిక న్యాయాన్ని గుర్తు చేసే జెండా హే మార్కెట్ స్క్వేర్స్ లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారతదేశ విధుల్లో నినాదించే కార్మిక గొంతుల వరకు మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలించింది 1886 మే1 అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో పాలకులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోయిన రక్తంతో గూడిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాల్లో మే ఒకటిన ఎర్రజెండాలు ఎగర వేయడం జరుగుతుంది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికుల పోరాటాలు జరుగుతున్నాయి కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా ప్రయత్నాలు మన దేశంలో జరుగుతున్న కనుక కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం భారతదేశంలో కూడా అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఎర్రజెండాలకు మాత్రమే ఉంది పార్టీ కార్యకర్తలు చికాగో అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని కార్మిక పోరాటాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు శ్యాంసుందర్ లక్ష్మీనారాయణ ఎండి కుతుబ్ ఎర్రన్న సౌలు కుతుబ్ రఘు తో పాటు పలువురు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.

## పుట్లూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో 139 వ మే డే



పుట్లూరు ( జనం రిపోర్టర్ ) : సందర్భంగా ఎర్రజెండాలు ఆవిష్కరిస్తూ మేడే ని ఘనంగా జరుపుకోవడం జరిగినది. మండల కార్యదర్శి, . పెద్దయ్య మాట్లాడుతూ!మేడే కార్మికుల విజయం. అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ సందర్భంగా కార్మికుల ముందుగా శుభాకాంక్షలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత,అసంఘటిత రంగ కార్మికులు పోరాటానికి సన్నద్ధం కవాలి కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని మార్పు చేయడానికి బీజేపీ మోడీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని దుయ్యి బెట్టారు, 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను 04 లేబర్ కోడ్ లుగా కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గపు చర్యని అన్నారు, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, దేశ జనాభాలో 48 కోట్లు మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలీ,ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డుని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు, హమాలీ కార్మికులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని, కనీస వేతనం 35 వేల రూపాయలు ప్రభుత్వం నిర్ణయించాలని డిమాండ్ చేశారు కార్మిక వర్గాన్ని దగా చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై కార్మిక వర్గం పోరాటాలకు సన్నద్ధం కావాల్సిన అవసరం ఆసన్నమైనదని తెలిపారు, ఈ సందర్భంలో కార్మిక వర్గం కార్మిక దినోత్సవాన్ని మేడే సందర్భంగా ఎర్ర జండాలు ఎగురా వేసి మేడే ను ఘనంగా జరుపుకోవడం జరిగినది. పాల్గొన్నవారు :వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గం అధ్యక్షులు, రాజు మం"అధ్యక్షులు, పెద్దన్న, వృత్తి దారుల సంఘం, మం"అధ్యక్షులు, ఓబుళపతి,బాలు, మం"అధ్యక్షులు. శివ, సూరి,శేషు,లక్ష్మీనారాయణ, బాలరంగప్ప,నారాయణ,బాలేఓబులేష్ తదితరులు.

# మతోన్మాదాన్ని వ్యతిరేకిద్దాంది ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం దికార్మికహక్కులను ,చట్టాలను రక్షించుకుందాము



సింగనమల ( జనం రిపోర్టర్ ) : దఫేదార్ చిన్నప్పయాదవ్ సీపీఐ జిల్లాకార్యవర్గ సభ్యులు139వ మేడే వేడుకలు సిపిఐ సింగనమల మండలములోనిరామస్వామిదేవాలయముదగ్గర సీపీఐ మండలకార్యదర్శి మధుయాదవ్ అద్యక్షతఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులుడి చిన్నప్ప యాదవ్ మాట్లాడుతూ,ప్రపంచవ్యాప్తంగా 139వ మే



డే వేడుకలు వాడవాడలా జరుపుకోవడం జరుగుతున్నది మే డే వేడుకల ఉద్దేశం ఏమనగా 18 గంటల పని దినాలను వ్యతిరేకిస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని ప్రవేశపెట్టాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేసి కార్మికులు రక్తం చిందించి సాధించుకున్నది .మే 1వ తారీకు ప్రపంచ కార్మికుల పోరాటాల సంఘీభావ దినం 139సంవత్సరాల కార్మిక పెట్టుబడి దోపిడి దారుల వ్యతిరేకంగా కార్మిక వర్గ పోరాటానికి స్ఫూర్తిగా నిలిచింది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అని కూడా నినదిం దించారు ప్రపంచ కార్మికులు తెచ్చిన ఈ 8 గంటల పని విధానాన్ని మతతత్వ పార్టీలు కార్మికులకు వ్యతిరేకంగా అనేకమైన చట్టాలను తుంగలో తొక్కి 44 లేబర్ కోడ్ లను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మికుల పొట్టను కొడుతున్నారు సమాన పనికి సమాన వేతనమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రగల్బాలు పలుకుతారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మాటే మర్చిపోవడం జరుగుతున్నది. కార్మికులహక్కులు కాలరాసి కార్పోరేట్లకు 16లక్షలకోట్లు మాఫీచేయడము చాలాదుర్మార్గము ఇప్పటికైనా కార్మికుల హక్కులను కాపాడాలి ,కార్మికులు చట్టాలను కార్మికుల కర్షకుల కష్టానికి అనుగుణంగా చట్టాలను మార్చాలి, శ్రమజీవుల ప్రతిచెమటబోట్టును వ్యర్థంకాకూడదు, ఇప్పటికైనా ప్రభుత్వరంగసంస్థలను దేశవ్యాప్తంగా ప్రైవేటు పేరుతో నిర్వీర్యం చేస్తూ ప్రవేటు రంగానికి దాసోహం కాకుండా కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా వెనక్కి తగ్గాలి లేకుంటే కార్మికుల చేతిలోనే మీరు బలైపోతారని పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎర్రజెండా తరపున హెచ్చరించడము జరుగుతున్నది పాల్గొన్నవారు,సీపీఐమండలసహాయకార్యదర్శి చికెన్ బాషా, రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బయన్న, చంద్రశేఖర్ ,సిపిఐ సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, వ్యవసాయ మండలఅధ్యక్ష కార్యదర్శులు,మునిస్వామి,ఓబుల పతి, నారప్ప, రామాంజనేయులు ,మధు రెడ్డి, దస్తగిరి,రూప్లానాయక్, చెన్నప్ప,అజయ్, తాతయ్య ,సాలన్న,అదెన్న,శ్రీనివాసులు,మసూద్ వలి,ఈశ్వరమ్మ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కార్మిక దినోత్సవ వేడుక ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశ్రాంతి ఉద్యోగి అంజిబాబు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ




ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ఏలేశ్వరం లో ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని సిఐటియు ఏలేశ్వరం మండల నాయకులు పాకలపాటి సోమరాజు ఆధ్వర్యంలో మేడే ఘనంగా నిర్వహించారు లారీ యూనియన్ ఆఫీసు నుండి వై ఆర్ సి వరకు నినాదాలు చేసుకుంటూ వెళ్లారు బాలాజీ చౌక్ సెంటర్లో కార్మికులను ఉద్దేశించి పాకలపాటి సోమరాజు మాట్లాడారు




ఇరిగేషన్ డిపార్ట్మెంట్ విశ్రాంతి ఉద్యోగి అంజిబాబు చేతుల మీదుగా జెండా ఆవిష్కరణ చేశారు అనంతరం పెద్ద ఎత్తున అంగన్వాడి యూనియన్ సభ్యులు కే సునీత, ఎన్ అమరావతి,పి నూకరత్నం, జె రాణి, పి దుర్గా సూర్య కుమారి, మరియు ఆశ వర్కర్ యూనియన్ కే గంగాభవాని, సిఐటియు నాయకులు పిల్ల రాంబాబు, రౌతు సత్యనారాయణ, మాసా రామారావు, పెద్దబాటి గురయ్యమ్మ ,గండి వెంకటరావు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు

# శ్రమజీవుల హక్కుల కై మే డే కార్మిక,కర్షకులందరూ ఏకీకృతం కావాలి.





ఏలేశ్వరం ( జనం రిపోర్టర్ ) : కార్మికులందరూ ఎగతాటిపై కొచ్చి,సమన్వయంతో తమ సమస్యలకు పరిష్కారాలు సాధించుకోవాలని స్థానిక తెదేపా నాయకులు మూది నారాయణస్వామి పిలుపునిచ్చారు. గురువారం నాడు కార్మిక దినోత్సవం సందర్భంగా మార్కెట్ కార్మిక యూనియన్,తొట్టి రిక్షా కార్మిక యూనియన్ సభ్యులతో కలిసి స్థానిక శివాలయం వద్ద గల కార్మిక భవనం వద్ద ఎర్రజెండాను నారాయణస్వామి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులతో పాటు ఎర్ర చొక్కాను ధరించి నారాయణస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ కార్మిక,కర్షకులకు కార్మిక దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్మిక సంఘాలన్నీ ఏకృతమై సమస్యలపై పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఏ సంఘంలోని సభ్యుడికైనా ఏదైనా కష్టం వచ్చినప్పుడు అన్ని సంఘాలు కలిపి ఐకమత్యంతో పోరాడి ఆ సభ్యుడికి పరిహారం అందించడం గాని,సహాయం చేయడం గాని చేయవచ్చని ఆయన అన్నారు. సమాజంలో శ్రామిక,కార్మికులకు తగిన గౌరవం ఇవ్వాలని,జట్టు కూలీలు, మార్కెట్ కూలీలు వ్యాపారస్తులతో సమన్వయంతో పనిచేస్తూ తగిన ఆదాయం వచ్చేలా ముందుకు సాగాలని ఆయన కోరారు. అనంతరం నారాయణస్వామి ఆధ్వర్యంలో కార్మికులు కార్మికుల భవనం నుండి ఏలేశ్వరం బాలాజీ చౌక్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో సత్తిబాబు,సన్యాసిరావు, కంచు బోయిన నాగేశ్వరావు,గెద్ద రాము, కంది సత్తిబాబు,కోరాడ అప్పారావు అన్నవరం,శ్రీను,సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# నందిగామ నియోజకవర్గంలో నాబార్డు నిధుల క్రింద

### : అనాసాగరం నుండి హనుమంతుపాలెం రోడ్డుకు కోటి 48 లక్షల రూపాయలు.

### : వీరులపాడు మండలం, జయంతి నుంచి ఎర్రుపాలెం రోడ్డుకు కోటి 75 లక్షల రూపాయలు మంజూరు.: ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.




ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, మే 1: ( జనం రిపోర్టర్ ) : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం నాడు నాబార్డు నిధుల క్రింద నందిగామ నియోజకవర్గంలో అనాసాగరం నుండి హనుమంతుపాలెం రోడ్డుకు 148 లక్షల రూపాయలు మరియు వీరులపాడు మండలం జయంతి నుంచి ఎర్రుపాలెం రోడ్డుకు 175 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని తెలియజేస్తూ వారి కార్యాలయంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ. శరవేగంగా అభివృద్ధిని పరుగులు పెట్టించడం కూటమి ప్రభుత్వానికే సాధ్యమని ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలియజేశారు. జయంతి నుండి ఎర్రుపాలెం రోడ్డు గత తెలుగు దేశ ప్రభుత్వ పాలనలో ఈ రోడ్డు పునర్నిర్మాణం కొరకు లక్షల రూపాయలు ప్రభుత్వం నుండి మంజూరు చేయించాము. కానీ 2019 తర్వాత వచ్చినటువంటి వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ నిధులు మురిగిపోయాయి,మాజీ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహన్ రావు వారి ప్రభుత్వ హయాంలో జరిగిన గడపగడపకు ప్రభుత్వం కార్యక్రమంలో గ్రామస్తులు ఎర్రుపాలెం రోడ్డు గురించి గ్రామ ప్రజలు అడగగా వైసిపి నాయకులు వారిపై దాడికి దిగి పోలీసులతో బెదిరించినటువంటి సంఘటనలు అనేకం ఉన్నాయని మరలా తిరిగి ఎన్డీయే కూటమి రాగానే 10 మాసాల కాలంలోనే ఒక కోటి 75 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించుకున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనాసాగరం నుండి వెళ్లే రోడ్డు కూడా గత తెలుగుదేశ ప్రభుత్వ హయాంలో మంజూరు చేయించగా వైసిపి పాలకుల కీచక ప్రభుత్వంలో దానిని కూడా తిరిగి వెనక్కి పంపించారని తెలియజేస్తూ కూటమి ప్రభుత్వం రాగానే అనాసాగరం నుండి హనుమంతుపాలెం నకు మరల రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం ఒకరికొకరి సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి పదాన్ని ముందుకు తీసుకెళ్లడంలో తోడ్పాటును ఇస్తున్న దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో 2014-19 కాలంలో అభివృద్ధిని చేసి చూపించాం మరల కూటమి ప్రభుత్వంలో పది మాసాల కాలంలోనే నందిగామ అభివృద్ధిని అగ్రపదంలో తీసుకు వెళుతున్నామని తెలియజేశారు.

## అంతర్జాతీయ కార్మిక దినోత్సవం (మేడే) సందర్భంగా కార్మిక, కర్షక సోదరులకు నా శుభాకాంక్షలు. : ఏపీ ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య.



ఎన్టీఆర్ జిల్లా, నందిగామ, మే 1 ( జనం రిపోర్టర్ ) : : నందిగామ పట్టణం పాత బస్టాండ్ సెంటర్ నందు గురువారం నాడు మే డే సందర్భంగా నియోజకవర్గ పరిశీలకులు బచ్చుల సుబ్రహ్మణ్యం బోస్ మున్సిపల్ చైర్పర్సన్ మండల కృష్ణకుమారి కూటమి నేతలు మరియు కార్మిక సోదరులతో కలిసి జెండాను ఆవిష్కరించిన ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ శ్రమ దోపిడికి వ్యతిరేకంగా ఎందరో మహానుభావులు జరిపిన పోరాట ఫలితంగా కార్మిక లోకంలో చైతన్యం వెల్లివిరిసింది. ఆనాటి దోపిడి విధానాలను సమూలంగా మార్చుకుని కార్మికులు తమ హక్కులను సాధించుకున్న రోజు ఇది. కార్మిక శక్తి లేనిదే సమాజం ముందుకు వెళ్ళదు. కార్మిక, కర్షకులు అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ ముందుకు వెళ్లడం ప్రస్తుతం అత్యంత అవసరం. కార్మిక వర్గం పక్షాన నిలబడి వారికి మేలు చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని ఈ సందర్భంగా మీకు తెలియచేస్తున్నాను. నాలా చట్టం రద్దు, ఉచిత ఇసుక విధానం, భవన నిర్మాణాలకు,లే అవుట్లకు అనుమతులు సరళతరం చేయడం వంటి నిర్ణయాలతో ఇప్పటికే నిర్మాణ రంగాన్ని నిలబెట్టి లక్షల మంది జీవితాలకు భద్రత కల్పించాం. కూటమి ప్రభుత్వం కార్మికుల ప్రభుత్వంగా, కష్టజీవుల ప్రభుత్వంగా ఉంటుందని తెలియజేస్తూ మరొక్క మారు అందరికీ మేడే శుభాకాంక్షలు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన బీజేపీ మండల అధ్యక్షులు



నార్పల ( జనం రిపోర్టర్ ) : : మండలం పరిధిలోని హెచ్. సోదనపల్లి పంచాయతీలో ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశానికి భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు వడ్డి ప్రభాకర్ రెడ్డి వెళ్లి, అక్కడ పని చేస్తున్నతీరును పరిశీలించారు. ఉపాధి హామీ గ్రామీణ వికాస శ్రామికులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న కారణంగా చల్లటి త్రాగు నీరు కానీ, మజ్జిగ కానీ ప్రభుత్వం నుంచి అందిస్తే వాడే తీవ్ర ఎండల నుంచి ఉపశమనం ఉంటుందని బీజేపీ మండల అధ్యక్షునికి తెలిపారు. ఉపాధి హామీ శ్రామికులకోసం ఫీల్డ్ అసిస్టెంట్ కి చెప్పి వారికీ అప్పటికప్పుడే ఓఆర్ఎస్ పాకెట్స్ బీజేపీ మండల అధ్యక్షుడు ఇప్పించారు. భవిష్యత్ లో కూడా మీకు ఎలాంటి ఇబ్బంది కలిగిన భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని వారికి తెలిపారు.

# పదవ తరగతి ఫలితాలలో ఎల్లాపూర్ ఎస్ పి ఆర్ స్కూల్ ప్రభంజనం




హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి మండల పరిధిలోని ఎల్లాపూర్ గ్రామ శివారులో గల ఎస్ పి ఆర్ స్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ శ్రేణి ఫలితాలను సాధించి విజయకేతనం ఎగురవేసింది కేవలం బోధన మాత్రమే కాకుండా నిర్దిష్ట నైపుణ్యాల పరిజ్ఞానాన్ని అందిస్తూ ప్రధానంగా కొనసాగుతున్న ఎస్పిఆర్ స్కూల్ ఎక్సెలెన్ పాఠశాల మూడు శాతం ఫలితాలతో విజయ డంక ముగిస్తూ వస్తుంది తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 100% ఉత్తీర్ణ సాధించడమే కాకుండా 586 మార్కులతో సాయిశ్రీ 585 మార్కులతో టి ఆనంది 582 మార్కులతో ఎం సాయి చంద్ర 581 మార్కులతో కే రఘువీర్ విజయకేతనం ఎగురవేశారు పరీక్షకు హాజరైన 275 మంది విద్యార్థులలో 560 అంతకన్నా ఎక్కువ మార్కులతో 34 మంది విద్యార్థులు 550 అంతకన్నా ఎక్కువ మార్కులతో 56 మంది విద్యార్థులు మరియు 500 అంతకన్నా ఎక్కువ మార్కులతో 171 మంది విద్యార్థులు హాజరై ప్రతి విద్యార్థి 75% మార్కులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందిస్తూ వారి గుణ శీలాలు అభివృద్ధి చెందేలా మరియు భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందేలా కేవలం పదో తరగతి ఫలితాల్లోనే కాకుండా అన్ని రకాల పోటీ పరీక్షలకు సంసిద్ధం చేస్తూ విద్యార్థులను తీర్చిదిద్దుతున్న పాఠశాల ఎస్పీఆర్ స్కూల్ ఎక్సలెన్స్ ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జగన్మోహన్ ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థిని విద్యార్థులను అభినందిస్తూ ఇంతటి ఘన విజయం సాధించడానికి గల కారణం పాఠశాలలో నిర్వహించే ప్రత్యేకమైన బోధన ఊహాలు నిర్దిష్ట ప్రణాళికలు ప్రతి కార్యక్రమంలో నైతిక సామాజిక విలువలు ఉండేలా బోధిస్తూ విద్యార్థుల్లో ఆత్మ స్థైర్యాన్ని పెంపొందించేలా విద్యను అందించడమే అని మాట్లాడుతూ ఈ ఫలితాలలో ఉపాధ్యాయుల యొక్క అపూర్వమైన సహకారం కూడా ఎంతోఉందని వారిని అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శేషగిరిరావు మాట్లాడుతూ ప్రస్తుత విద్యా విధానంలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు గమనిస్తూ విద్యార్థులకు విద్యార్థులకు సంజనాత్మకతతో కూడిన విద్యను అందిస్తూ వారు పోటీ పరీక్షలను ఎదుర్కొనేలా ప్రత్యేక శిక్షణ ఇస్తూ తరగతులలో వెనుకబడిన విద్యార్థులకు బృహత్తర పద్ధతుల్లో పాఠ్య ప్రణాళికలు రూపొందించి బోధించడం వలన గణనీయమైన అభివృద్ధిని సాధించగలుగుతున్నామని తెలిపారు ఈ ఫలితాల్లో ముందంజలో నిలిచిన విద్యార్థులను అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తూ తల్లిదండ్రులను అంకితభావంతో పాఠశాల ఉపాధ్యాయులను పాఠశాల యజమాన్యం అభినందించడం జరిగింది

## ఆదర్శ కమ్యూనిస్టు గంగిల్ల లింగారెడ్డి
## ఎల్లాపూర్ లో ఘనంగా లింగారెడ్డి విగ్రహావిష్కరణ



హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : హసన్ పర్తి ఆదర్శ కమ్యూనిస్టు కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి అని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ లో కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లింగారెడ్డి విగ్రహాన్ని తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ లింగారెడ్డి జీవితాంతం సీపీఐ లో పనిచేసి అందరిలో స్ఫూర్తిని నింపాడని అన్నారు. నేడు



ఎర్రజెండా వైపు ప్రపంచం చూస్తున్నదని అన్నారు. ప్రపంచంలో నేడు నేపాల్, చైనా, క్యూబా, వియత్నాం దేశాలలో కమ్యూనిస్టు రాజ్యం విలసిల్లుతున్నదని అన్నారు. భవిష్యత్తులో కూడా మన దేశంలో కమ్యూనిస్టులకే భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ నిలిపి వేయాలని, మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు ముందుకు రావాలన్నారు. గతంలో సుదీర్ఘ ఆందోళన చేపట్టి రైతాంగం మోడీ మెడలు వంచిందని, దాంతో రైతుల వ్యతిరేక చట్టాలు వెనక్కి తీసుకున్నారని అన్నారు. నేడుకార్మిక వర్గం సంపద సృష్టిస్తుంటే మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు కట్టబెడుతున్నదని అన్నారు. వారికి 16 లక్షల కోట్ల రూపాయలను రైటాఫ్ లోన్స్ పేరుతో రద్దు చేసిందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ప్రభుత్వం బలహీన పరుస్తున్నారని, వాటిని కాపాడుకోవాలన్నారు. కాశాయీకరణ, కార్పొరేటీకరణకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సీపీఐ జిల్లా నాయకులు నేదునూరి రాజమౌళి అధ్యక్షత వహించగా సభలో మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, బికేఎంయు జాతీయ నాయకులు మోతె లింగారెడ్డి,సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆదరి శ్రీనివాస్, ఎన్.అశోక్ స్టాలిన్, మద్దెల ఎల్లేష్, తోట బిక్షపతి, అయిప్సో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. శ్రీహరి, మండల కార్యదర్శి మెట్టు శ్యామ్ సుందర్ రెడ్డి, పోషకులు, విగ్రహదాత గంగిల్ల భాస్కర్ రెడ్డి, నాయకులు మునిగాల బిక్షపతి, మాలోతు శంకర్, బొట్టు బిక్షపతి, శాఖ కార్యదర్శి షేక్ బాబు, మర్రి శ్రీనివాస్, కొత్త గట్టు శ్యామ్ సుందర్, గోపు బుచ్చిరెడ్డి,జానకి, నిరూప, రత్నాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రేణికుంట్ల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం మేడే సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పోతరాజు సారయ్య కామ్రేడ్ గంగిల్ల లింగారెడ్డి విగ్రహం వద్ద సీపీఐ పతాకాన్ని ఎగురవేయగా సీనియర్ నాయకులు గోలి రాజిరెడ్డి సీపీఐ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు.

## పాత్రికేయులకు మరియు నియోజకవర్గ ప్రజలకు అలర్ట్ న్యూస్



నార్పల ( జనం రిపోర్టర్ ) : నేడు 78934 27183 నుంచి ఒక అపరిచిత వ్యక్తి వాట్సప్ గ్రూపులలో ఉన్న ఒక పాత్రికేయున్ని కానీ లేదంటే గ్రూపుల్లో అడ్మిన్ గా ఉన్న ఒకరితో నేను తాడిపత్రి లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్నా అని చెప్పి గ్రూపుల్లో అడ్మిన్ గా చేపించుకునేంతవరకు వాట్సాప్ చాటింగ్ చేస్తాడు. గ్రూపులో అడ్మిన్ అయిన తర్వాత అడ్మిన్లుగా ఉన్న వారందరినీ తొలగించి తనే అడ్మిన్ గా ఉంటున్నాడు. ఇలాగే మరొకరితో చాటింగ్ చేస్తూ విజయవాడ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అని చెప్పి (నార్పల ) మన సమాచారంలి అను గ్రూపులో అడ్మిన్ గా చేరి అందులో ఉన్న అడ్మిన్లందరినీ ఎవరి అనుమతులు లేకుండా తొలగించి అతని అడ్మిన్ గా వ్యవహరిస్తుండడం గమనార్హం. ఇదే మాదిరిగా జిల్లా వ్యాప్తంగా అతను కొన్ని గ్రూపులలో అడ్మిన్ గా చేరి అన్ని గ్రూపులను తన చేతుల్లోకి లాగేసుకోవడం విశేషం. ఈరోజు నుంచి మన సమాచారం గ్రూపునకు, మాకు ఎటువంటి సంబంధం ఉండదు. అందరూ ఆ గ్రూపు నుంచి ఎగ్జిట్ అవ్వాలని కోరుతున్నాను. త్వరలోనే ఇంకొక మన సమాచారం గ్రూపు తయారు చేసి సమాచారాన్ని నియోజకవర్గ ప్రజలందరికీ చేరవేరుస్తాను. ముఖ్య గమనిక o91 78934 27183 93920 44303 ఈ నంబర్ల నుంచి వాట్సాప్ చాటింగ్ కానీ, వాయిస్ కాల్స్ కానీ రిసీవ్ చేసుకోవద్దండి.ఇట్లు,దాదావలి (మన సమాచారం గ్రూపు సృష్టికర్త) జనం న్యూస్ రిపోర్టర్.

## ప్రకృతి పర్యావరణ
## పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ వితరణ



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం ఆధ్వర్యంలో గత ఎనిమిది గురువారం మజ్జిగ వితరణ కార్యక్రమం చేపట్టారు.ప్రకృతి పర్యావరణ పరిరక్షణ సంఘం అధ్యక్షులు,వైద్యులు సఖిరెడ్డి విజయబాబు మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు విజయబాబు మాట్లాడుతూ ఆంధ్ర బ్యాంకు వద్ద, ప్రభుత్వ ఆసుపత్రిలో వేసవి తాపం పెరుగుతుండడంతో రోడ్డు మీద వెళ్లే బాటసారులకు మజ్జిగ వితరణ చేసి దాహార్తిని తీర్చేందుకు కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు.ఈ గురువారం వరుపుల చిట్టిబాబు,తాళ్లూరు గొల్లజీరావు, రౌతు సహదేవుడు,గొల్ల నాగేశ్వరరావు ఆర్థిక సహాయంతో మజ్జిగ వితరణ చేపట్టామన్నారు.ఈ కార్యక్రమంలో జ్యోతుల నాగ శ్రీనివాస్,చక్రధర్ రావు, వాగు రాజేష్,వి సత్యనారాయణ, ముత్యాల గంగరాజు,నర్ల చిదంబరం, గొల్లపల్లి వరప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.



## వేసవి విజ్ఞాన తరగతులు
## గ్రంథాలయాల్లో విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి
## గ్రంథాలయ గ్రంథపాలకుడు కవికొండల



ఏలేశ్వరం, ( జనం రిపోర్టర్ ) : వేసవి సెలవుల్లో విద్యార్థులు సమయాన్ని వృథా చేసుకోకుండా గ్రంథాలయానికి వచ్చి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని స్థానిక గ్రంథాలయ గ్రంథపాలకుడు కవికొండల సత్యనారాయణ అన్నారు.రాష్ట్ర పౌర గ్రంథాలయ శాఖ సంచాలకులు ఏ.కృష్ణమోహన్ ఆదేశాలతో ఏలేశ్వరం



నందు గ్రంథాలయం నందు నిర్వహిస్తున్న నాలుగవ రోజు వేసవి విజ్ఞాన తరగతులలో భాగంగా గురువారం నాడు ఉపాధ్యాయుడు మామిడి రామారావు ఆధ్వర్యంలో విద్యార్థులకు చిత్రలేఖనం కథలు వ్రాయుట,నీతి పద్యాలు పఠించడం, వాటి భావాలు అవపోసన పట్టడం వంటి విషయాలపై శిక్షణ ఇవ్వడం జరిగిందని సత్యనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో 40 మంది విద్యార్థులు పాల్గొని విజ్ఞానాన్ని పెంపొందించుకున్నారని ఆయన తెలిపారు.

## మేడే స్ఫూర్తితో
## కార్మికుల హక్కు కోసం ఐక్యంగా పోరాటం చేయాలి




పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నేతాజీలి మే డే స్ఫూర్తితో కార్మిక వర్గ హక్కుల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన పెదకాకానిలో గురువారం మేడేను పురస్కరించుకొని పెద్దకాకాని సెంటర్లో సిఐటియు పతాకాన్ని వై నేతాజీ ఆవిష్కరించి ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజీ అధ్యక్షతన జరిగిన సభలో వై నేతాజీ మాట్లాడుతూ . 139 ఏళ్ల క్రితం ఎనిమిది గంటల పని దినం సాధనే లక్ష్యంగా 1986లో అమెరికా సికాకో పట్టణంలో ప్రారంభమైన పోరాటం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు విస్తరించి చట్టబద్ధమైన హక్కు గా అమలులోకి తెచ్చుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుతం దేశంలో ఉన్న పాలకులు ఆ చట్టాలను తూట్లు పొడుస్తూ కార్మిక చట్టాలకు రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లు తీసుకువస్తున్నారని అన్నారు. ఈ లేబర్ కోడ్ లో ఎనిమిది గంటల పని దినం స్థానంలో కార్మికుల చేత పది నుండి 12 గంటల వరకు పని చేయించుకునే వెసులుబాటు కల్పించారని దీనిని ఆసరాగా చేసుకొని ఇటీవల యాజమానుల ప్రతినిధులు రోజుకు 15 గంటలు పని చేయాలని ఆదివారం కూడా సెలవు లేకుండా పనిచేయాలని మాట్లాడుతున్నారని, ఆ విధానాలు రానున్న కాలంలో కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టివేసే ప్రమాదం ఉందని అన్నారు. ఇప్పటికే ప్రావిడెంట్ ఫండ్ ఈఎస్ఐ తదితర సంక్షేమ పథకాలు చట్టాలలో ఉన్న ఆచరణలో కార్మికులకు అమలు జరగడం లేదని, మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు చేయాని యాజమానులపై విధించే ఆంక్షలు జరిమాణాలు శిక్షలను తగ్గించి వేస్తున్నదని దీనివల్ల కార్మిక సంక్షేమ చట్టాలు అమలు చేయకుండా పూర్తిగా ఎగవేసేందుకు యాజమాన్యాలకు వెసులుబాటు అవుతుందని అన్నారు. ఇప్పటికే దేశంలో ధరల పెరుగుదల నిరుద్యోగం తదితర సమస్యలతో సతమత మవుతున్న కార్మిక వర్గానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం చర్యలు పిడుగుపాటులాగా తయారు అవుతున్నాయని, వాటిని ప్రతిఘటించేందుకు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సమ్మెలో కార్మిక, ప్రజానీకం ఐక్యమై ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో , రాజా రమేష్ బి బాబురావు బి సాంబయ్య యు శివయ్య ఎస్ఎన్ఎలాంబరం. అన్నమ్మ పాల్గొన్నారు.స్థానిక పంచాయతీ కార్యాలయంలో జెండాను ఆదిలక్ష్మి ఆవిష్కరించగా సురేష్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు పేరంటాలమ్మ గుడి దగ్గర ఉన్న జెండాను ఉల్లంగుల శివయ్య ఆవిష్కరించారు ప్రధాన కూడలిలోని జెండాను జిల్లా కార్యదర్శి వై.నేతాజీ ఆవిష్కరించగా ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు కే ఏడుకొండలు షేక్ ఇస్మాయిల్ డి వెంకటరామిరెడ్డి బి దేవరాజు దేవ సహాయం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు సుందరయ్య కాలనీలో జెండాను నన్నపనేనిశివాజీ,ఆవిష్కరించారు తక్కెళ్ళపాడు లోని పంచాయతీ కార్యాలయం వద్ద బోసు శేషగిరిరావు ఆవిష్కరించారు అవతవరప్పాడు పంచాయతీ కార్యాలయం వద్ద ధర్మరాజు బాబు ఆవిష్కరించారు ఆవిష్కరించారు శంకర కంటి ఆసుపత్రి వద్ద జెండాను కె.గోపి ఆటోవర్కర్లు ఆవిష్కరించారు.మేడే వేడుకల్లో మండలంలోని అన్ని వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పది పరీక్షల్లో మఖ్తల్ ప్రాంత ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల హవా
## ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ప్రత్యేక చొరవ
## పదోతరగతి విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే,




అమరచింత /మక్తల్/ వనపర్తి జిల్లా ప్రతినిధి/ ( జనం రిపోర్టర్ ) : గతంలో పది ఫలితాల్లో అట్టడుగున ఉండే మక్తల్ ప్రాంతం ఈసారి 100% ఉత్తీర్ణత శాతం సాధించడం అభినందనీయం.మక్తల్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన పదో తరగతి విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి అద్భుత ఫలితాలు సాధించారని, ఇందులో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి చూపిన ప్రత్యేక చొరవ అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ కట్టా సురేష్ గుప్తా, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏ రవికుమార్ తెలిపారు. గురువారం కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ,ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ప్రభుత్వ పాఠశాలలో చదివే పదవ తరగతి విద్యార్థిలకు క్యూఆర్ కోడ్ తో కూడిన ప్రత్యేకంగా ముద్రించబడిన నోట్ బుక్కులను పంపిణీ చేశారని, పరీక్షల సమయంలో 10వ తరగతి విద్యార్థులకు ఈ నోట్ పుస్తకాలు ఎంతగానో ఉపకరించాయని అన్నారు. దీంతోపాటు పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ఇటు ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకునేలా వారికి సూచనలు సలహాలు అందించి, విద్యార్థులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వారిపై ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసేందుకు అన్ని చర్యలు ఎమ్మెల్యే చేపట్టారని కొనియాడారు. గతంలో ఎన్నడూ లేనంతగా ప్రతిపరీక్షల్లో విద్యార్థులు ఏకంగా 100% ఉత్తీర్ణత సాధించడంతోపాటు, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా చాలామంది విద్యార్థులు 500 పైగా మార్కులు ఎక్కువమంది సాధించడాన్ని స్వాగతించారు. గతంలో 10 పరీక్షల ఫలితాల్లో అట్టడుగు స్థాయిలో ఉండే మక్తల్ ప్రాంతం అద్భుత విజయాలను సాధించి ఇటు ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమ, కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమాలతో సాధ్యమైందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సైతం ఇటు పుస్తకాల పంపిణీ తో పాటు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం చేస్తూ.. ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు వాటి పర్యవేక్షణను గమనిస్తున్నారని, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది వచ్చినా వాటిని పరిష్కరించి విద్యార్థులకు నాణ్యమైన బోధన ఇతర సదుపాయాలను అందిస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో మక్తల్ నియోజకవర్గం ను విద్యలో రాష్ట్రంలోనే అత్యుత్తమ స్థాయిలో నిలబెట్టేందుకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కృషి చేస్తున్నారని, ఆయనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏ రవికుమార్, సాయి ఫైనాన్స్ శీను, బోయ వెంకటేష్ ,రవికుమార్, ఫయాజ్ ,సురేష్ ,శేఖర్, నరసింహ, పి లక్ష్మన్న, రాములు అశోక్ గౌడ్, ఆనంద్, లక్ష్మన్న కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్ పార్టీ
## లక్ష్యం బీసీల కులకన చేయాలి అనే నినాదం



గుంటూరు పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : బీసీలను కులగణన చేయాలని అలుపెరగని పోరాటం చేసిన 'బహుజన్ సమాజ్ పార్టీ' తమ నినాదాన్ని జాతీయ నినాదం గా మార్చి "మనువాద బిజెపి" ప్రభుత్వాన్ని మెడలు వంచి తమ డిమాండ్ ను సాదించుకున్న 'బహుజన్ సమాజ్ పార్టీ'. .బహుజన్ సమాజ్ పార్టీ వాదం జాతీయవాదం ,బహుజన్ సమాజ్ పార్టీ వాదం మానవతావాదం, బహుజనులే ఈ దేశాన్ని పరిపాలించాలని, మెజార్టీ వర్గమే రాజ్యాధికారం చేయాలని, బీసీల సమస్సే భారతదేశ సమస్యని ,రాజ్యాధికారంలో మేమెంతో- మా వాటా కూడా అంతే అని,ఓట్లు మావి - సీట్లు మీవా? ఇకపై చెల్లదు- చెల్లదు .గుంటూరు ,బహుజన్ సమాజ్ పార్టీ.

## బజారు హమాలి ఆధ్వర్యంలో ఘనంగా మేడే వేడుకలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద బజారు హమాలీ కార్మికులు 139వ మే డే ఉత్సవాలను గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాసులు మేడి జెండాను ఆవిష్కరించి కార్మికులకు శుభాకాంక్షలు తెలిపా. ప్రపంచ కార్మికులారా ఏకం కావాలని పిలుపునిచ్చారు కార్మికుల హక్కుల కోసం ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సూరి, కార్మికులు లింగన్న, వెంకటేష్, రిక్షా శ్రీను, భీమన్న, మహేష్, వెంకటేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## మణిపురం ఇండియాలో
## భాగం కాదా??? పిఠాపురంలో దళితులు ఉండకూడదా???




గుంటూరు పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : తమ్ముడు .... ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదు అని అంటున్నారు. భారత్ మాతాకీ జై అని నినాదాలు చేస్తున్నారు. మణిపూర్ మహిళలను నగ్నంగా చేసి రోడ్లు వెంబడి సామూహికంగా, బహిరంగంగా అత్యాచారాలు చేస్తే, ఆ దాడులకు గురైన మహిళలను మణిపూర్ మాతాకీ జై అని పిలుస్తారా,? భారతమాత కి జై అని పిలుస్తారా?. అసలు భారతమాత అంటే హిందూ స్త్రీ మాత్రమేనా?. భారతదేశంలో ప్రతిరోజు కొన్ని వేల సంఖ్యలో అణగారిన వర్గాల స్త్రీలపై అనేక అత్యాచారాలు జరుగుతూనే ఉన్నాయి. నాయకులంటే వీరి గురించి మాట్లాడరా?. మీ నాయకులు అగ్రవర్ణ హిందువులపై జరిగే దాడులకు మాత్రమే ఖండించటానికి వస్తారు. భారతదేశ ప్రధానమంత్రి మోడీ హిందు మతానికి మాత్రమే ప్రధానమంత్రా?. మణిపూర్ రాష్ట్రంలో కొన్ని నెలలపాటు జరిగిన మత ఉన్మాదానాన్ని నువ్వు చెబుతున్నా వీళ్ళు ఎవరైనా ఎప్పుడైనా ఖండించారా ?. "మతపరమైన ఉగ్రవాదాన్ని" ఎవరు చేసినా, దాన్ని మానవత్వం కలిగిన ఎవరైనా ఖండించవలసిందే.మనుషులు ఎవరు వీటిని ప్రోత్సహించకూడదు. కాశ్మీర్ సంఘటన కారణంగా మన ప్రధానమంత్రి సౌదీ పర్యటనను వెంటనే రద్దు చేసుకొని భారతకు తిరిగి వచ్చినారు. సంతోషకరమైన విషయం.మణిపూర్ రాష్ట్రంలో నేటికీ హిందూ మతోన్మాదులు ఇతర వర్గాలపై మతపరమైన దాడులు చేస్తుంటే , దేశ ప్రధానిగా ఉన్న మోడీ, ఒక పార్టీకి అధ్యక్షుడు ఉన్న పవన్ కళ్యాణ్ , నేను విజనరీని అని చెప్పుకునే చంద్రబాబు, జగన్,కె సి ఆర్ దేశంలోని అగ్రవర్ణ పార్టీల నాయకులు ఆ సంఘటనలను గురించి ఎప్పుడైనా ఖండించారా? కనీసం ఇప్పటివరకు మొత్తంగా 10 నిమిషాలైనా ఈ దేశభక్తి కలిగిన నాయకులు మాట్లాడినట్టు భారతదేశంలోని మిగతా సమాజానికి నిరూపించగలరా?కనీసం పది రోజులు కూడా కానీ పిఠాపురం మల్లాం గ్రామంలోని ఎస్సీల కుల బహిష్కరణ చేసిన వారిని, మరియు అన్నమయ్య జిల్లా రాజంపేటలో ఎస్సీ కులం వారు రోడ్డుపైన తిరగటానికి వీలు లేకుండా వారి ఉంటున్న ప్రదేశాన్ని ఎత్తైన గోడలు కట్టి వారిని మానసికంగా వేదనకు గురిచేసిన వారిని, ఆ సంఘటనను ప్రోత్సహించిన వారిని ఏమైనా శిక్షించారా? ఆ గ్రామాలు భారతదేశ భూభాగం కాదా?, వారు భారతీయులు కారా?. కులానికో తీర్పు, మతానికో తీర్పు ఉంటే దీన్ని ధర్మం అని ఎలా అంటాము?.మనదేశంలోని ఇతర కులాలపై, ఇతర మతాలపై జరుగుతున్న ఉన్మాదపు దాడులను ప్రోత్సహిస్తున్న వారిని ఏ ధర్మం అంటారు. మొదట మనము మనుషులం. ఈ కులం, ఈ మతం మనం ఏర్పాటు చేసుకున్నవే ఈ సత్యాన్ని గ్రహించిన ఏ మనిషైనా సరే గొప్ప మానవతావాదిగా మిగిలిపోతారు......గుంటూరు తూర్పు నియోజకవర్గం, బహుజన్ సమాజ్ పార్టీ

## కీర్తిశేషులు కాళ్ళ గోపాలకృష్ణ గారి
## 4వ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమం



పొదిలి ( జనం రిపోర్టర్ ) : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఐ.పోలవరం మండలం, టీ.కొత్తపల్లి వాస్తవ్యులు కీర్తిశేషులు స్వర్గీయ శ్రీ కాళ్ళ గోపాలకృష్ణ గారి నాల్గవ వర్ధంతి సందర్భంగా, ఆయన జీవితాన్ని స్మరించుకుంటూ, మానవతా విలువలకు నిదర్శనంగా సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.ఈ మహత్తర కార్యక్రమం, ఆయన ధర్మపత్ని శ్రీమతి కనకదుర్గ గారు మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో, దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ మరియు హెూప్స్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించబడింది.ఈరోజు పొదిలి పరిసర ప్రాంతాలలో తిరుగుతూ ఉన్న నిరుపేదలకు మరియు నవ్యాంధ్ర దివ్యాంగుల సేవాసమితి వృద్ధాశ్రమం నివాసితులకు ప్రేమపూర్వకంగా మంచి భోజనం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆహారం అందుకుంటూ ఆశీర్వాదాలు తెలిపిన వృద్ధులు, నిరుపేదలు కళ్ళలో ఆనందభాష్పాలతో తమ కృతజ్ఞతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ ఫౌండర్ నరసింహారావు గారు, సహాయ నిర్వాహకురాలు రాధా గారు పాల్గొనడం విశేషం. వారు మాట్లాడుతూ ం "గోపాలకృష్ణ గారి సేవా మనోభావాన్ని నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలి. ఆయన సేవా దీక్షకు నివాళు లర్పించడమంటే ఆ సేవల బాటలో నడవడమే." అని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు మరింత మంది లో సేవాభావాన్ని పెంచేలా చేయాలని ప్రతి ఒక్కరూ ఆకాంక్షించారు

## సిఐటియు, సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా మేడే ఉత్సవాలు




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో 139వ మే డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు బి వెంకటేష్ , సిఐటియు సిపిఎం నాయకులు రమేష్ గోపి అజయ్ ,మాట్లాడుతూ మే డే కేవలం సెలవు దినం కాదు కార్మికుల శ్రమ గౌరవాన్ని ఐక్యతను సామాజిక న్యాయాన్ని గుర్తు చేసే జెండా హే మార్కెట్ స్క్వేర్స్ లో రక్తంతో రాసిన చరిత్ర నుండి భారతదేశ విధుల్లో నినాదించే కార్మిక గొంతుల వరకు మేడే కార్మికుల పోరాట స్ఫూర్తిని రగిలించింది 1886 మే1 అమెరికా దేశంలోని చికాగో ప్రాంతంలో ఎనిమిది గంటల పని దినం కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్న సందర్భంలో పాలకులు జరిపిన కాల్పుల్లో అనేకమంది కార్మికులు చనిపోయిన రక్తంతో గూడిన గుడ్డను ఎర్రజెండాగా రూపం తరం చేసుకొని



ఆనాటి నుండి ఈనాటి వరకు ప్రపంచ దేశాల్లో మే ఒకటిన ఎర్రజెండాలు ఎగర వేయడం జరుగుతుంది ప్రపంచ కార్మికులారా ఏకంకండి అనే నినాదంతో కార్మికుల పోరాటాలు జరుగుతున్నాయి. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మారుస్తూ కార్మికులకు కనీస వేతనాలు అమలు కాకుండా ప్రయత్నాలు మన దేశంలో జరుగుతున్న కనుక కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని కార్మికులకు ఎనిమిది గంటల పని దినం కోసం భారతదేశంలో కూడా అనేక సంవత్సరాలుగా పోరాటాలు నిర్వహిస్తున్న చరిత్ర ఎర్రజెండాలకు మాత్రమే ఉంది పార్టీ కార్యకర్తలు చికాగో అమరవీరుల స్ఫూర్తిని తీసుకొని కార్మిక పోరాటాలు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ శాఖ కార్యదర్శి లు చంటి బి విష్ణు కరుణాకర్ నాయకులు కార్యకర్తలు. ఆటో రాము ఫయాజ్ అంజి శివ వెంకటేష్ అశోక్ కృష్ణయ్య కొండన్న షారుక్ జహంగీర్ కురుమన్న నరసింహ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్స్ పట్ల
## కార్మిక లోకం అప్రమత్తంగా ఉండాలి. బి. రంగారావు




అమరచింత/ గద్వాల/ వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : గద్వాల ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో గురువారం ఎల్ఐసి సిబ్బంది మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గద్వాల బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి బి .రంగారావు మాట్లాడుతూ ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలిపారు. మే డే స్ఫూర్తితో హక్కులు నిలబెట్టుకోవడం కోసం అదనపు సౌకర్యాల కోసం మరింత ఉధృతంగా ఐక్య పోరాటాలు చేయడమే మన ముందున్న కర్తవ్యం. భారత రాజ్యాంగం కల్పిస్తున్న ప్రాథమిక హక్కులు ప్రజాస్వామ్యం లౌకిక తత్వం స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయి. ప్రధానంగా రాజ్యాంగం కల్పించిన జీవించే హక్కు పని హక్కు సమిష్టి తత్వం నీరుగారుస్తున్నది కార్మిక వర్గంలో చీలుకలు తీసుకువచ్చి పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్పిస్తున్నాయి కేంద్ర ప్రభుత్వాలు. ఆనాడు 1986 మే 1 నుండి 4వ తారీఖు వరకు చికాగో నగరాన ఎనిమిది గంటల పని కోసం కార్మికులు పోరాడుతుంటే పోలీసు కాల్పులు బాంబు దాడులు నాయకుల ఉరితీతలతో ఎరుపెక్కిన ఎర్రజెండా విశ్వవ్యాప్తంగా ప్రతిఘటన పోరాటాలు తీవ్రం చేసింది. ఎనిమిది గంటల పని దినం సాధించుకున్నది. పని గంటలు తగ్గింపు కోసం చేసే పోరాటం నిజమైన వర్గ పోరాటం అని ఆనాడు కారల్ మార్క్స్ నొక్కి చెప్పారు. అందుకే పెట్టుబడి దారి వర్గం ఆనాటి నుండి ఈనాటి వరకు పని గంటలు పెంచి కార్మికుల శ్రమను దోచుకొని దోచుకుని లాభాలు గడించాలని ఆశపడుతున్నారు అభివృద్ధి చెందిన దేశాల్లో వారానికి ఐదు రోజులు పని గంటలు. రోజుకు 7 గంటల పని అమలులో ఉంది. దీనికి భిన్నంగా మన దేశంలో 12 గంటల పని దినం ఉండాలని డిమాండ్ ముందుకు తెస్తున్నారు. కాబట్టి కార్మిక లోకమంతా ఏకం కావాలని కోరుచున్నాను. బ్రాంచ్ మేనేజర్ చండీశ్వర్ గారు మాట్లాడుతూ ఎంతో మంది రక్తం చిందిస్తే గాని ఈరోజు ఈ మేడే జరుపుకుంటున్నాం అని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో సూరజ్. రాఘవేంద్ర శివశంకర్ కృష్ణ చైతన్య సుదర్శన్ శెట్టి పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర
## ప్రభుత్వాలు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిది ( జనం రిపోర్టర్ ) : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కే రాజన్న ఆరోపించారు. 139 వ మేడే ఉత్సవాలను పట్టణంలోని టి యు సి ఐ జెండా కట్ట వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ మేడే వేడుకలకు ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య హాజరయ్యారు. మాస్ లైన్ నాయకులు సామెల్ మే డే జెండాను ఎగురవేశారు. అనంతరం గుమ్మడి నరసయ్య, కే రాజన్న మాట్లాడుతూ ఆనాడు చికాగోలో కార్మికులు సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం నేటికీ అమలుకు అవడం లేదని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మికులకు తీరని ద్రోహం చేసిందని ఆరోపించారు. ఆనాటి కార్మికుల స్ఫూర్తితో కార్మికులు పోరాటం కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు కురుమన్న, వెంకట్ రాములు, ఏసన్న, భక్తి, ప్రేమ రత్నం తో పాటు మహిళా కార్మికులు మహిమలు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్య పోరాటకు సిద్ధం కావాలి ఏఐటీయూసీ



రేపల్లె ( జనం రిపోర్టర్ ) : కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి నాయకులు పి నాగాంజనేయులు, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. 139వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రేపల్లె పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెటింగ్ యార్డు, రింగ్ రోడ్డు, రైల్వేస్టేషన్, ఓల్డ్ టౌన్, ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ కార్యాలయం, పెనుమూడి ఆటో స్టాండ్ అల్యూమినియం కార్మికులు, తదితర సెంటర్లలో జెండాలు ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడి చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూల చట్టాలను తీసుకువస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణకోసం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 20న కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులతో పట్టణము నుండి పెనుమూడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో ఎఐటియుసి నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, ముత్యాల దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ల నాయకులు నాగరాజు, గాలి ఏసుదాసు, శ్రీనివాసరావు, వీరబాబు, శ్రీను, జాన్, సాంబయ్య శ్యాం,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి. కమలాకరరావు, విజేంద్రరావు, మార్కెటింగ్ యార్డు యూనియన్ నాయకులు సమ్మెట శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు ఐక్య పోరాటకు సిద్ధం కావాలి ఏఐటీయూసీ

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి నాయకులు పి నాగాంజనేయులు, సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ పిలుపునిచ్చారు. 139వ మేడే దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం రేపల్లె పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆటో వర్కర్స్ యూనియన్, వ్యవసాయ మార్కెటింగ్ యార్డు, రింగ్ రోడ్డు, రైల్వేస్టేషన్, ఓల్డ్ టౌన్, ఆర్టీసీ డిపో వద్ద ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్, సిపిఐ కార్యాలయం, పెనుమూడి ఆటో స్టాండ్ అల్యూమినియం కార్మికులు, తదితర సెంటర్లలో జెండాలు ఎగురవేసి మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల శ్రమను దోపిడి చేసే విధంగా కార్పొరేట్ సంస్థలకు అనుకూల చట్టాలను తీసుకువస్తున్న కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులు మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మిక చట్టాల రక్షణకోసం, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీ కరణను వ్యతిరేకిస్తూ ఈ నెల 20న కార్మిక సంఘాలు నిర్వహించతలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులతో పట్టణము నుండి పెనుమూడి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమాలలో ఎఐటియుసి నాయకులు సిరంశెట్టి శ్రీనివాసరావు, చొక్కాకుల శివశంకర్, ముత్యాల దుర్గారావు, ఆటో వర్కర్స్ యూనియన్ల నాయకులు నాగరాజు, గాలి ఏసుదాసు, శ్రీనివాసరావు, వీరబాబు, శ్రీను, జాన్, సాంబయ్య శ్యాం,ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు పి. కమలాకరరావు, విజేంద్రరావు, మార్కెటింగ్ యార్డు యూనియన్ నాయకులు సమ్మెట శ్రీనివాసరావు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## మే డే సందర్భంగా తాపీ వర్కర్స్ మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు




రేపల్లె ( జనం రిపోర్టర్ ) : తాపీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మేడే మజ్జిగ చలివేంద్రంలి...రేపల్లె పట్టణంలో మేడే సందర్భంగా నెహ్రూ బొమ్మ వద్ద తాపీవర్కర్స్ యూనియన్ సిఐటియు జెండా ఆవిష్కరణ చేసి అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని నిర్వహించడం జరిగింది..ఈ కార్యక్రమంలో తాపీవర్కర్స్ యూనియన్ సభ్యులు మగదాసు కోటేశ్వరరావు జండా ఆవిష్కరణ చేశారు, సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్. మణిలాల్ అధ్యక్షులు జె.ధర్మరాజు, నాయకులు లోయ.బాబు,ఆర్. బిక్షాలు,గోవాడ.శ్రీను తదితరులు పాల్గొన్నారు... ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు వివిధ రకాల ప్రమాద భరిత పనులు చేస్తున్నారని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్మిక సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో
## 139 వ.మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు



పెదకాకాని ( జనం రిపోర్టర్ ) : మండల కేంద్రమైన పెదకాకాని లో సిపిఐ మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 139 వ మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు పెదకాకాని వెనిగండ్ల నంబూరు గ్రామాలలో సిపిఐ ఎఐటియుసి జెండా ఆవిష్కరణలతో చేయడంతో పాటు ఆటోనగర్ కాంప్లెక్స్ సెంటర్ మరియు 100 అడుగుల రోడ్డులో గల ఆటో స్టాండ్ ల నందు జండా ఆవిష్కరణలు జరిపారు ఈ కార్యక్రమానికి పెదకాకాని సిపిఐ గ్రామ కార్యదర్శి పాటిబండ్ల దేవిద్రాజు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న గుంటూరు జిల్లా ఏఐటీయూసీ నాయకులు పుప్పాల సత్యనారాయణ జిల్లా రైతు సంఘం అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి లు మాట్లాడుతూ చికాగో నగరంలో పోలీసుల ధమన కాండలో ఐదుగురు కార్మికుల పై జరిపిన కాల్పులలో కార్మికుల రక్తం లో కార్మికుని చొక్కా తడిపి ఇదే ఎర్రజెండా శ్రమజీవులకు అండగా ఉంటుందని నినాదాలు ఇస్తూ కార్మికులు మరణించారని ఆరోజును ప్రపంచమంతా శ్రమజీవుల పండుగగా మే ఒకటో తేదీ నాడు ప్రపంచమంతా పండుగ జరుపుకుంటారని అన్నారు ఆ రోజు నుండి ప్రపంచవ్యాప్తంగా రోజుకు 8 గంటల పని దినాలు ప్రారంభించబడ్డాయని కార్మికుల సొంత పనులు చేసుకొనటానికి ఎనిమిది గంటలు రెస్ట్ తీసుకుంటానికి ఎనిమిది గంటలుగా ఒక రోజులో ఉండే 24 గంటలను భాగించటం జరిగిందని చెప్పారు మన భారతదేశంలో మొట్టమొదటిసారిగా కార్మిక సంఘాలు ఏర్పాటు చేసి స్వాతంత్ర పోరాటంలో కార్మికులను మమేకం చేసిన ఘనత ఏ ఐ టి యు సి కె దక్కుతుందన్నారు ఏఐటియుసి ఇప్పటికీ 105 సంవత్సరాలు పూర్తి చేసుకున్న అతి పెద్ద కార్మిక సంఘం అని అన్నారు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 44 కార్మిక చట్టాలను సాధించడం జరిగిందని ఆ 44 చట్టాలను మోడీ ప్రభుత్వం నాలుగు జోనులుగా ప్రకటించి సంఘం పెట్టుకునే హక్కు సమ్మెలు చేసుకునే హక్కులు లేకుండా కాలరాయడం తో ఆగకుండా 8 గంటల పని ధినాలను 12 గంటలకు పెంచే దుర్మార్గమైన ఆలోచనలు కేంద్ర ప్రభుత్వం చేస్తుందని దుయ్యబట్టారు, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు అండదండలుగా ఉండేదని కానీ గత ప్రభుత్వం సంక్షేమ బోర్డు ను నిర్వీర్యం చేసిందని ఇప్పటి కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంక్షేమ బోర్డును వెంటనే ప్రారంభించాలని అలానే ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం 15000 రూపాయలు ఇస్తామని చేసిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని దాంతోపాటు లైసెన్సు ఉండి ఆటో నడుపుతున్న ప్రతి కార్మికుడికి 15వేల రూపాయలు ఇవ్వాలని అలాగే గూడ్స్ ఆటోలు నడిపే కార్మికులకు కూడా 15000 రూపాయలు ఇచ్చే విధమైన చర్యలు చేపట్టాలని ఆటో రంగాన్ని పరిశ్రమగా గుర్తించి ఈఎస్ఐ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యాలు కల్పించాలని ఈ చలానాలు రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి బుల్ల బాబురావు రామిశెట్టి శ్రీనివాసరావు షేక్ బాజీ దాన బోయిన సాంబశివరావు బొట్టు శ్రీనివాసరావు సకిల్ ఓగ్గు కోటేశ్వరరావు గోపి సుబ్బారావు దర్శి ఈశ్వరరావు నరసింహారెడ్డి గోపిరెడ్డి ఎన్ సత్యనారాయణ గుడే జి శ్రీనివాసరావు సాగర్ ఎమ్మార్వో వెంకటప్ప రెడ్డి బాసీదు తదితరులు పాల్గొన్నారు

## “పది” లో “ప్రతిభ”కు పట్టం కట్టిన”అక్షర” విద్యార్థులు..
## 550 పైన 22 మంది విద్యార్థులు.
### 500కు పైగా 62 మంది విద్యార్థులు..
### అభినందించిన యాజమాన్యం..




రామడుగు ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో “అక్షర” పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ప్రతిభకు పట్టం కట్టి పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు కీర్తి ప్రతిష్టలను పెంచారు..రామడుగు మండలం గుండి గోపాల్ రావు పేట గ్రామంలోని అక్షర పాఠశాలలో95 మంది ఎస్ఎస్సి పరీక్షలు రాశారు.. పది ఫలితాలలో 600 మార్కులకు గాను జి.మనస్విని568 టి తేజ 562ఇ.సాక్షిత 560 కే మమత 559 ఎల్.కార్తీక్ 558మార్కులు సాధించారు. 550 కి పైన 22 మంది 500కు పైగా 62 మంది 100% ఉత్తీర్ణతతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల కరస్పాండెంట్ మినుకుల మునీందర్ తెలిపారు.. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మినుకులమునిందర్ మాట్లాడుతూ పదో తరగతి ఫలితాలలో ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను సాధించి పాఠశాలకు ఉపాధ్యాయ బృందానికితల్లిదండ్రులకు మంచి పేరు తీసుకువచ్చారని సంతోషం వ్యక్తం చేశారు... ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ మినుకులరాధ ఉపాధ్యాయ బృందం పూల బొకేలు ఇచ్చి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## అత్యుత్తమ ఫలితాలు సాధించిన”అల్ఫోర్స్ “
## 500 పైన 72 మంది విద్యార్థులు.
### 100% ఉత్తీర్ణత సాధించిన అల్ఫోర్స్..
### అభినందించిన యాజమాన్యం..




రామడుగు, ( జనం రిపోర్టర్ ) : రాష్ట్ర విద్యాశాఖ బుధవారం ప్రకటించిన పదో తరగతి ఫలితాల్లో “ అల్ఫోర్స్ “ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ మార్కులను సాధించి పాఠశాలకు తల్లిదండ్రులకు కీర్తిని తెచ్చిపెట్టారు.. రామడుగు మండలం గోపాల్ రావు పేట గ్రామంలోని అల్ఫోర్స్ పాఠశాలలో పది ఫలితాలలో 600 మార్కులకు గాను బక్క శెట్టి హర్షిని 574 కే భాను ప్రకాష్ 573 ఎం శరణ్య 568 జె సాయి చరణ్ 568 కే సంజన జి మన్విత 566మార్కులు సాధించారు. 500కు పైగా 72 మంది 100% ఉత్తీర్ణతతో విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించారని పాఠశాల చైర్మన్ నరేందర్ రెడ్డి తెలిపారు.. అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చైర్మన్ ఊట్కూరి నరేందర్ రెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

## సిఐటియు ఆధ్వర్యంలో అరుణ పథకాలు ఆవిష్కరణ

రేపల్లె.. ( జనం రిపోర్టర్ ) : సిఐటియు ఆధ్వర్యంలో ఘనంగా మేడే జండాలు ఆవిష్కరణమేడే స్ఫూర్తితో కార్మికులు ఐక్యపోరాటాలకి సిద్ధంకావాలి...సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ పిలుపు...లి రేపల్లె పట్టణంలో మున్సిపల్ ఆఫీస్ వద్ద,ఆర్టీసీ వద్ద హెయిర్ బస్ డ్రైవర్స,గవర్నమెంట్ హాస్పిటల్ వద్ద మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్,బస్టాండ్ రిక్షా స్టాండ్, నెహ్రూబొమ్మ వద్ద తాపీ వర్కర్స్ యూనియన్,అంబేడ్కర్ పార్క్ వద్ద భగతసింగ్ ఒంటిఎద్దు బళ్ళు యూనియన్,ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టువద్ద అంకమ్మ తల్లి బజార్ ముఠా వర్కర్స్,రైల్వేస్టేషన్ ఆటో డ్రైవర్స్, కారుమూరు పద్మాలయ,వేజ్జెళ్లలంక దుర్గా రైస్ మిల్లు,పేటేరు మహాలక్ష్మి రైస్ మిల్లు,రెపల్లే పట్టణంలో వివిధ ఆటొ స్టాండ్స్ మొత్తం 30 చోట్ల సీఐటీయూ జండాలు ఆవిష్కరించటం జరిగింది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి అంతర్జాతీయ కార్మికదినోత్సవం మేడే ద్వారా కార్మికులు సాధించుకున్న 8 గంటల పనిని నేడు కేంద్ర ప్రభుత్వం12.00గం మార్చడం కోసం ముందుకు వస్తున్నది,మేడే స్ఫూర్తితో భారతదేశ కార్మికవర్గం ఐక్యంగా ఈ విధానాన్ని తిప్పికొట్టాలని అన్నారు. కార్మికవర్గం అనేక పోరాటాలు చేసి సాధించుకున్న కార్మికచట్టాల్లో సవరణలు చేయడం ద్వారా కార్మికుల హక్కులు హరించే కుట్ర జరుగుతుంది,దేశంలో కార్మికలందరికీ కనీసవేతనాలు ఇవ్వాలి, గత కొన్ని సంవత్సరాలుగా కేంద్రంలో ఉన్నా ప్రభుత్వాలు ప్రభుత్వరంగ సంస్థలుని ప్రైవేటీకరణ చేయటానికి పునుకొంటున్నా నేపథ్యంలో కార్మికుల ఉపాధి అవకాశాలు హక్కులు దెబ్బతింటున్నాయ.కావునా మేడే స్ఫూర్తితో దేశంలో జాతిసంపద అయినా ప్రభుత్వరంగ సంస్థలు కాపాడుకోవడానికి,దేశవ్యాప్తంగా లేబర్ కోడ్లను నిరసిస్తూ మే20 కార్మికుల సమ్మెలో,కార్మిక హక్కులు సాధించుకోవడానికి కార్మికవర్గం పోరాటంలోకి రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు వివిధ సంఘాల నాయకులు కె.ఝాన్సీ, కె.వి.లక్ష్మణరావు,కె.రమేష్ బాబు,జె.ధర్మరాజు,వై.కిషోర్, కె.సాయప్రసాద్,యు.రామకృష్ణ,వై.నవీన్, ఎన్.కృష్ణకుమారి,కె.ఆస్విరాదం, డి.శ్రీనివాసరావు,బి.ఆగస్టిన్,డి.అగస్టీన్, తదితరులు పాల్గొన్నారు...

## పదవ తరగతి పరీక్షా ఫలితాలలో
## రేవతి హై స్కూల్ విద్యార్థులు విజయభేరి




రంగారెడ్డి జిల్లా ప్రతినిధి/ శంకర్‌పల్లి ( జనం రిపోర్టర్ ) : శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రేవతి హై స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు నిన్న విడుదలైన 10 వ తరగతి పరీక్ష ఫలితాలలో ఎం అనూష 593 మార్కులు సాధించి తమ పాఠశాల పేరును మండలంలోనే మొదటి స్థానంలో నిలిపింది. నిన్న విడుదలైన పదవ తరగతి పరీక్షా ఫలితాలలో రేవతి హై స్కూల్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎ కోమల్ 572 మార్కులు సాధించింది. జి రామ్ చరణ్ గౌడ్ 567, బి కార్తీక 566, ఎండి మునా వరుణ్ 559, ఎస్ శ్రీవల్లి 559 మార్కులు సాధించారు. మొత్తం 133 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 34మంది విద్యార్థులు 500 పైగా, 64 మంది విద్యార్థులు 415 పైగా మార్కులు సాధించినట్లు కరెస్పాండెంట్ శ్రీనివాస్ తెలిపారు. ప్రతిబి కనబరిచిన విద్యార్థులను కరస్పాండెంట్, ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, సహకరించిన ఉపాధ్యాయ బృందానికి, తల్లిదండ్రులకు కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ రవికాంత్, అకాడమిక్ డైరెక్టర్ పావని, జోష్ణశ్రీ, ఇన్చార్జి అర్చన, సాంబశివరావు, చంద్రశేఖర్, విప్లవ్, ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ కార్మిక దినోత్సవ వేడుకలు




మొగల్తూరు మే 01 జనం రిపోర్టర్: ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మొగల్తూరు లో లాక్ సెంటర్ నుండి పాతకాలువ సెంటర్ వరకు సాయి తాపీ మేస్త్రి సంఘం ఆధ్వర్యంలో గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాపీ మేస్త్రి సంఘ అధ్యక్షుడు చల్లా . మురళికృష్ణ, కార్యదర్శి షేక్ ప్రసాద్ బాబు, ఉపాధ్యక్షుడు నక్కా. శ్రీను, తాపిమేస్త్రిలు పాల్గొన్నారు

## డాక్టర్ జి. అన్న ప్రసన్న ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించిన విషయం పై సంఘటన ను ఖండిస్తూ జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు






రామగుండం:(జనం రిపోర్టర్) : రామగుండం:మే 01. విధి నిర్వహణలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జి. అన్న ప్రసన్న గోదావరిఖనిలో ఒక ప్రైవేట్ ఆసుపత్రి లో తనిఖీ నిర్వహించి అన్ రిజిస్టర్డ్ అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ ను గుర్తించి తగిన చర్యలు తీసుకొనుచుండగా, విధులకు విధులకు అడ్డుపడడం, వారిపైనే యజమాన్యం వారి ఉద్యోగుచే కేసు పెట్టించడం సమంజసం కాదని ఈ సంఘటన ను ఖండిస్తూ, జిల్లా వైద్య విధాన పరిషత్ ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, సీనియర్ డాక్టర్లు గురువారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కలిసి వారి సంఘీభావాన్ని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజల శ్రేయస్సు కోసం పాటుపడే అధికారులకు సహకరించాలని కోరారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన నార్పల సత్యనారాయణరెడ్డి



నార్పల (జనం రిపోర్టర్) : : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి లోని ఆయన నివాసంలో వైసిపి సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నార్పల సత్యనారాయణరెడ్డి గురువారం కలిసారు. ఈ సందర్భంగా శింగనమల నియోజకవర్గ సమన్వయకర్తగా మాజీ మంత్రివర్యులు డాక్టర్ సాకే శైలజానాథ్ ను ప్రకటించడంతో వైయస్ జగన్మోహన్ రెడ్డి ని కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు అనంతరం నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు,నియోజకవర్గ లోని సమస్యలు, పలు అంశాలు అంశాలపై చర్చించినట్లు తెలిపారు. వైసిపి పార్టీ సింగనమల నియోజకవర్గంలో బలోపితం చేయడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపా

## జనగణనతో పాటు

## కులగణన చేస్తామన్న కేంద్ర నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం...

### తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ కూరపాటి వెంకటనారాయణ...



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మే 01. స్వాతంత్రం వచ్చి 75 ఏండ్లు దాటినా భారతదేశంలో మెజార్టీ ప్రజలైన బి.సి కుల జనగణన లేదని, తరతరాలుగా ఉత్పత్తి, శ్రమలో ఎన్నో త్యాగాలు చేసిన బి.సి సమాజాన్ని గుర్తించి బి.సి కులగణను చేస్తామని కేంద్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ ఉద్యమకారుల వేదిక రాష్ట్ర చైర్మన్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ స్వాగతిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలియజేశారు. హనుమకొండ జిల్లా కేంద్రం కాకతీయ విశ్వవిద్యాలయం ఎస్డిఎల్సి, పూలే ప్రాంగణంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 95 సంవత్సరాల క్రితం బ్రిటిష్ ప్రభుత్వం చేసిన కులగణన తర్వాత నేటికి బి.సి జనాభా లెక్కలు చేయలేదని, కుల జనగణన కోసం బి.సి సంఘాలు చేసిన వీరోచిత పోరాటాలు, ప్రతిపక్షాల డిమాండ్ ను గౌరవించి మోడీ ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుందని అన్నారు. బి.సి ల సమస్యను, సామాజిక న్యాయన్ని గత నాలుగు సంవత్సరాల నుండి ఒక ప్రధాన అంశంగా, నినాదంగా తీసుకొని దేశమంతా తిరిగి ప్రజల డిమాండ్ గా ప్రస్తావించి ప్రభుత్వం మీద తీవ్ర ఒత్తిడి చేసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఈ సందర్భంగా తెలంగాణ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారని అన్నారు. ఇల్లు అలకగానే పండుగ అయినట్టు కాదని కేవలం కుల గణన చేస్తామని నామమాత్రంగా చేసి చేతులు దులుపుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయం జరగదని అది ఆచరణాత్మకంగా అన్ని రంగాల్లో ఇంతకాలం తీవ్ర వివక్షతకు గురైన బీసీ ప్రజలకు సమన్యాయం జరిగినప్పుడే ప్రజలందరి అభివృద్ధి జరిగి రాహుల్ గాంధీ కోరిన సమన్యాయం జరుగుతుందని భావించాలి. చట్టసభలతో పాటు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో 76 సంవత్సరాల నుండి నిర్లక్ష్యానికి గురైన ప్రజలకు న్యాయం చేయవలసిన అవసరాన్ని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం గుర్తించినందుకు సామాజిక వర్గాలు సంతోషిస్తున్నారని అన్నారు. ఈ అంశాన్ని ప్రకటనలతో కాలయాపన చేయకుండా నియమిత కాలములో కులగణన చట్ట సవరణ చేయవలసిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన అన్నారు. రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు బీసీ మేనిఫెస్టో ద్వారా రాహుల్ గాంధీ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో కూడా చట్టసభలలో, నామినేటెడ్ పదవులలో, ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలలో తగిన ప్రాతినిధ్యం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాలకులు కేవలం కులగణన చేసి సమన్యాయం జరిగిందని భావించడంతో సరిపోదని అన్నారు. ఈ సమావేశంలో డాక్టర్ సంఘాని మల్లేశ్వర్, డాక్టర్ నల్లని శ్రీనివాసు, డాక్టర్ కొట్టే భాస్కర్, డాక్టర్ మంద వీరస్వామి లు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక స్థిరత్వమే ప్రభుత్వ లక్ష్యం....

### పట్టణంలో 410 మంది నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు....మంథని పట్టణంలో విస్తృతంగా పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు....



రామగుండం(జనం రిపోర్టర్) : రామగుండం:మే 01. మహిళలు ఆర్థిక స్థిరత్వం సాధించడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తుందని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. గురువారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని పట్టణంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ,అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మంథని మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలో శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం, ఇందిరా మహిళా శక్తి ద్వారా ఏర్పాటు చేసిన 2.5 లక్షల విలువ గల మొబైల్ క్యాంటీన్, మార్కెట్ ఏరియాలో 5 లక్షల విలువగల నైనిక నైటీస్, ఫ్యాషన్ వేర్ మ్యాచింగ్ సెంటర్ మంత్రి ప్రారంభించారు. పాత పాల కేంద్రంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ఏర్పాటుకు అనువైన స్థలం పరిశీలించారు. మొబైల్ క్యాంటీన్ ప్రారంభించిన మంత్రి అధికారులతో కలిసి టిఫిన్ చేసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మహిళలకు ఆదాయం మార్గాలు పెరగాలి, వారి కుటుంబాలు ఆర్థికంగా పటిష్టం కావాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళలచే కుట్టు మిషన్ కేంద్రాలు, మొబైల్ క్యాంటీన్, వివిధ వ్యాపార యూనిట్ల స్థాపనకు కృషి చేస్తున్నామని అన్నారు. మంథని పట్టణంలో మున్సిపల్ కార్యాలయం సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి శ్రీపాద కుట్టు మిషన్ కేంద్రం ద్వారా 10 మంది మహిళలకు ఉపాధి లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ మహిళా సంఘాలకు ప్రభుత్వం అప్పగించిందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉపాధి కల్పించాలని ప్రయత్నంతో మంథని లో ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మహిళ సోదరీమణులు వ్యాపార విస్తరణలో ఎటువంటి కార్యాచరణ తీసుకున్న ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచితంగా బస్సు ప్రయాణం కల్పించామని, ఉచిత బస్సు ప్రయాణం ద్వారా అనేక మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని, ప్రయాణాలు చేస్తూ వాణిజ్య వ్యాపార రంగాలలో ఎదిగేందుకు ఈ పథకాన్ని వినియోగించుకుంటున్నారని మంత్రి తెలిపారు. మంథని పట్టణంలో ఇండ్లు లేని నిరుపేదలకు మొదటి జాబితాలో 410 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని, ఇండ్ల స్థలం లేని వారికి కూడా పంపిణీ చేసేందుకు ప్రభుత్వ స్థలం గుర్తించే కార్యక్రమం కలెక్టర్, ఆర్డిఓ ఆధ్వర్యంలో జరుగుతుందని అన్నారు. ప్రజలు ఓపికతో ఉండాలని ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు పక్కా ప్రణాళికలతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద క్యాంటీన్ల ఏర్పాటు, ప్రభుత్వ పాఠశాలలకు ఏకరూప దుస్తులు కుట్టడం వంటి వివిధ అంశాలలో మహిళలకు ప్రభుత్వం సహకారం అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





## : సమాజ అభివృద్ధిలో కార్మికులదే కీలక పాత్ర కార్మికుల హక్కుల కోసం పోరాటలకు సిద్ధంకండి సి ఐ టి యు నాయకులు గంగిపెల్లి కుమార్



చొప్పదండి(జనం రిపోర్టర్) : చికాగో అమరుల స్ఫూర్తితో కార్మికుల హక్కుల సాధన కోసం కార్మికలోకం ఉద్యమించాలని సిఐటియు నాయకులు పిలుపునిచ్చారు. గురువారం రోజున మే డే ను పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా వద్ద హమాలీ సంఘం ఆధ్వర్యంలో ఎర్ర జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా గంగిపెల్లి కుమార్ మాట్లాడుతూ....పని గంటలు తగ్గించాలని చికాగో లో కార్మికులు చేసిన పోరాట ఫలితమే చట్టాలు వచ్చాయని, ప్రపంచ వ్యాప్తంగా కార్మిక లోకం 139 సంవత్సరాలుగా మే డే ను పండుగ దినంగా ఘనంగా జరుపుకుంటున్నారని అన్నారు. ఈ పరిస్థితుల్లో కార్మికులు అనేక సమస్యలను సవాళ్ళను ఎదుర్కోవల్సిన సమయం ఆసన్నమైందని,అందరు ఐక్యంగా ఉండి పోరాడాలని ఆయన అన్నారు. కేంద్రంలో నరేంద్రమోది ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పోరాడి సాధించుకున్న కార్మికుల హక్కులను కాలరాస్తూ చట్టాలను నిర్వీర్యం చేయాడానికి కుట్ర చేస్తున్నారని ఆరోపించారు. 44 కార్మిక చట్టాలను రద్దు చేసి 4 లేబర్ కోడ్ లుగా తెచ్చారని దీనివల్ల కార్మికుడు శ్రమ దోపిడీకి గురవుతారని, రక్షణ లేకుండా పోతుందని, కార్మిక శాఖ ద్వారా వచ్చే సంక్షేమ ఫలాలు అందె పరిస్థితులు లేకుండా పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. 139 వ మే డే సందర్భంగా కార్మిక లోకం ప్రతిన బూని కార్మిక చట్టాల పరిరక్షణ కోసం, శ్రమ దోపిడీ లేని వ్యవస్థ కోసం, హక్కుల సాధన కోసం సంఘటీత, ఆసంఘటిత రంగ కార్మికులు ఐక్యంగా పోరాటలకు సిద్ధం కావాలని గంగిపెల్లి కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు హమాలి సంఘం శ్రీనివాస్,శేఖర్, పెద్ది రవి, మరిమడ్ల రమేష్, తిరుపతి, కానుకరాజు, అశోక్, కానుకయ్య,రాజన్నల లింగయ్య,బుచ్చిలింగులు,భూమయ్య, సతీష్,కచ్చు రమేష్,నిట్టు రాయుడు, ఏముండ్ల బక్కయ్య,పెద్ది రవి,తదితరులు పాల్గొన్నారు.

## చికాగో లో చిందిన ఎర్రని రక్తం లో ముంచి ఎత్తిన జెండా ఎర్ర జెండా....

### మే డే స్ఫూర్తిగా జిల్లాలో14 మండలాలు గ్రామాలు కంపెనీ కారా?నాలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎగిరిన ఎర్రజెండాలు.... కడారి సునీల్ పిలుపుఏఐటీయూసీ జనరల్ సెక్రెటరీ...



రామగుండంజనం రిపోర్టర్: రామగుండం:మే 01. 139వ. మే డే కార్యక్రమాలు పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లాలో 14 మండలాలు కంపెనీ కారా?నాలు ఐకెపి మార్కెట్ మున్సిపల్ హాస్పిటల్ గోదాం రైస్ మిల్స్. వివిధ సెంటర్లో, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఎగరవేసి, మేడే స్ఫూర్తిగా చికాగో అమరులకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ మాట్లాడుతూ, 1886 చికాగోలు పని గంటలు తగ్గింపుకై జరిగిన వీరోచిత పోరాటంలో అసులు బాసిన అమరవీరుల రక్తంలో తడిసిన ఎర్రజెండా మే డే స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. కొట్లడిసాధించుకున్న కార్మిక హక్కులు చట్టాలు నేటి పాలకవర్గాలు కాల రాచి వేస్తున్నాయని, వాటిని కాపాడుకోవాల్సిన బాధ్యత నేటి కార్మిక వర్గం పై ఉందని, మే 20న. జరుపుతుల పెట్టిన సార్వత్రిక దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు వైవి రావు. జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల రమేష్ జూపాక రామచందర్ బిఎస్ఎన్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు రెడ్డపాక లక్ష్మణ్. క డారి తిరుపతి కడారి నరేష్ పోశం, రాజమల్లు వెంకటేష్ బొజ్జ రవి శంకర్ గోస్కుల సదయ్య, తాండ్ర మోహన్, జెట్టి సంపత్ కుందేల శ్రీను, రవీందర్ చారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## వాలీబాల్ సమ్మర్ క్యాంపును ప్రారంభించిన ఎస్సై రాజు..డీఎస్ఓ ఆధ్వర్యంలో వేసవి శిక్షణ..



రామడుగుజనం రిపోర్టర్:రామడుగు మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల మైదానంలో గురువారం రాత్రి మండల ఎస్సై రాజు వాలీబాల్ వేసవి శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ వాలీబాల్ సమ్మర్ క్యాంపును యువకులు విద్యార్థులు సద్వినియోగపర్చుకోవాలని సూచించారు.. క్రీడలతో మానసిక శారీరకంగా దృఢత్వాన్ని పెంపొందించడంతోపాటు ఉల్లాసంగా ఉండవచ్చని అన్నారు. జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఈ వేసవి శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నాయి.. ఈ కార్యక్రమంలో సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు పంజాల శ్రీనివాస్ గౌడ్ బర్కత్ అలీ ఆశాలు గంట్ల వెంకట్ రెడ్డి అనిల్ శ్రీకాంత్ దాసరపు చందు యువకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా మే డే



శింగనమల జనం రిపోర్టర్:నియోజకవర్గ వ్యాప్తంగా పలు మండల కేంద్రాల్లో మే డే శుభసందర్భంగా 139వ ప్రపంచ కార్మిక దినోత్సవం ను కార్మికులు, సిపిఐ, అఖిల భారత రైతు సంఘం ల ఆధ్వర్యంలో మే డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. శింగనమల మండలంలో ప్రజా సమస్యల కోసం నిరంతరం పోరాడి అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పిస్తూ ఏఐకేఎంఎస్ సహాయ కార్యదర్శి కృష్ణ, సింగనమల మండల కమిటీ సభ్యుడు రామాంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు. ప్రపంచ కార్మికులారా ఏకం కండి, కార్మిల ఐక్యత వర్ధిల్లాలని, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం ఏందిరా మనము చేద్దామని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వజ్రగిరి స్వర నాగప్ప, దేవత్వం ఆంజనేయులు, అనిల్, కుమార్, ఆది, పామిడి పెద్దన్న ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. నార్పలలోలి.... మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణంలో భారత కమ్యూనిస్టు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో 139వ మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలపై సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన కార్మికులు పోరాటానికి సన్నద్ధం కావాలని మండల కార్యదర్శి సాకే గంగాధర్ పిలుపునిచ్చారు. కార్మిక వర్గం అనేక ప్రాణ త్యాగాలు చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని మార్పు చేయటానికి మోదీ ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని దుయ్యబట్టారు. 44 లేబర్ కోడ్ కార్మిక చట్టాలను 04 లేబర్ కోడ్ లు గా కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం దుర్మార్గపు చర్యని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, దేశ జనాభాలో 48 కోట్ల మంది అసంఘటిత రంగంలో పనిచేస్తున్న హమాలి, ఆటో రిక్షా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు నాగరాజు, సుధాకర్, వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి పెద్దయ్య, నారాయణప్ప, సూరి, చలపతి, రాజు తదితరులు పాల్గొన్నారు. పుట్లూరు మండలంలో...మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మండల కార్యదర్శి డి. పెద్దయ్య అధ్యక్షతన 139వ మే డే ని జెండావిష్కరింప చేసి ఘనంగా నిర్వహించారు. మే డే అనేది కార్మికుల విజయమని, ఈ సందర్భంగా సంఘటిత అసంఘటిత రంగాలలో పనిచేస్తున్న కార్మికులందరికీ అంతర్జాతీయ కార్మికుల దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘ నియోజకవర్గ అధ్యక్షులు రాజు, డి హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు పెద్దన్న, వృత్తిదారుల సంఘ మండల అధ్యక్షుడు శివ, సూరి, శేషు, లక్ష్మీనారాయణ బాల రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## మడకశిర తాలూకు వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు గా శేషాద్రి



మడకశిర జనం రిపోర్టర్ మడకశిర వైఎస్ఆర్సిపి యూత్ అధ్యక్షుడు గా వైఎస్ఆర్సిపి తాడేపల్లి పార్టీ కేంద్రాలయం నుంచి గురువారం ప్రకటన విడుదల చేసింది ఈ సందర్భంగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డికి మరియు మడకశిర నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త ఈరలక్కప్ప ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువాతో సత్కరించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు మడకశిర నియోజకవర్గం యూత్ అధ్యక్షులు శేషాద్రి మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి యూత్ అధ్యక్షులుగా నియమించినందుకు మడకశిర నియోజకవర్గం లో వైఎస్ఆర్సిపి తరపున పార్టీ బలోపేతం చేయడానికి నా శ్రయ శక్తికి మించి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ క్రమంలో నరసింహులు, రంగనాథ్, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ హరి, తదితరులు ఉన్నారు

